Registered No. HSE/49 [Price : Rs. 0-90 Paise.

# తెలంగాణ రాజపత్రము

# THE TELANGANA GAZETTE

## PART IV-B EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 1] HYDERABAD, FRIDAY, FEBRUARY 13, 2015.

### TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS Etc.

The following is the authoritative text in English language of the Ordinance promulgated by the Governor on the 13th February, 2015 is being published under article 348 (3) of the Constitution of India for general information:-

### TELANGANA ORDINANCE No. 1 OF 2015.

Promulgated by the Governor in the Sixty-sixth Year of the Republic of India.

**AN ORDINANCE TO AMEND THE TELANGANA (AGRICULTURAL PRODUCE AND LIVESTOCK) MARKETS ACT, 1966.**

Whereas, consequent upon the adaption of the Andhra Pradesh (Agricultural Produce Livestock) Markets

Act, 1966 to the State of Telangana it has been considered necessary to change the composition and term of the Agriculture Market Committees under the Telangana (Agricultural Produce and Livestock) Markets Act, 1966 to protect the interests of the growers and to improve functioning of the Agriculturel Market Committees by re-constituting the said Agriculture Market Committees to suit to the requirements of the State;

And whereas, the Legislature of the State is not in session and the Governor of Telangana is satisfied that circumstances exist which render it necessary for him to take immediate action;

Now, therefore, in exercise of the powers conferred by clause (1) of article 213 of the Constitution of India, the Governor hereby promulgates the following Ordinance:-

**Short title and commencement.**

1. (1) This Ordinance may be called the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Ordinance, 2015.

(2) It shall be deemed to have come into force with effect from 1.1.2012.

**Amendment of Section 5.**

2. In the Telangana (Agricultural Produce and Live- stock) Markets Act, 1966 (hereinafter referred to as the principal Act), in section 5,-

(1) in sub-section (1),-

(a) in the opening paragraph, for the word "eighteen" the word "fourteen" shall be substituted;

(b) in clause (i), for the word "eleven", the word "eight" and for the word "appointed", the word "nominated" shall be substituted, respectively;

(c) in the second proviso to clause (i) for the word "five", the word "three" shall be substituted;

(d) in clause (ii) for the word "three", the word "two" and for the word "appointed", the word "nominated" shall be substituted, respectively;

(e) in clause (iii), for the word "appointed", the word "nominated" shall be substituted.

(2) in sub-section (2), for the word "appointed", occuring at two places, the word "nominated" shall be substituted;

(3) for sub-section (3), along with the first proviso there under, the following shall be substituted, namely,-

"(3) Save as otherwise provided in this Act, the term of office of the members nominated under sub-section (1) shall be one year from the date of nomination:

Provided that a member nominated under clause(ii) of sub-section (1) shall cease to hold office, if he/she ceases to be a trader:";

(4) in sub-section (6), for the word "appointment", the word "nomination" shall be substitued.

(5) in sub-section (9), for the word "appointed", the word "nominated" shall be substituted;

(6) in sub-section (10), for the word "appointed", the word "nominated" shall be substituted;

(7) after sub-section (10), the following sub-section shall be inserted, namely,-

"(11) Notwithstanding anything contained in any provisions of this Act, Members of the Committee including the Chairman and Vice-Chairman shall hold the office during the pleasure of the Government.".

Amendment of Section 5-A.

3. In the principal Act, in section 5-A,-

(1) in sub-section(1), the words "and appointed" shall be deleted;

(2) in sub-section (2) for the word "appointed", occuring at two places the word, "nominated" shall be substituted;

(3) in sub-section (3),-

(i) for the word "appointed" the word "nominated" and for the word "appointment", the word "nomination" shall be substitued, respectively;

(ii) in the first proviso for the word "appointed" the word "nominated" shall be substituted.

Amendment of Section 6.

4. In the principal Act, in section 6, in sub-section(3),-

(i) in clause (a), for the words "may appoint" the words "may nominate" shall be substituted;

(ii) in clause (b), for the word "appointed" the word "nominated" shall be substituted;

(iii) in clause (c), for the word "appointed" the word "nominated" shall be substituted;

(iv) in clause (d),-

(a) for the word "appointment" the word "nomination" shall be substitued;

(b) for the word "appointed" occurring at two places the word "nominated" shall be substituted.

Amendment of Section 11.

5. In the principal Act, in section 11, in sub-section(1), for the word "appointed" the word "nominated" shall be substituted.

6. In the principal Act, in section 22, in sub-section(3), in clause (a), for the word "appoint" the word "nominate" shall be substituted. **Amendment of Section 22.**

7. In the principal Act, in section 33, in sub-section(2) in clauses (i) and (ii) for the word "appointment" the word "nomination" shall be substituted. **Amendment of Section 33.**

8. Notwithstanding anything contained in any provisions of this Act, the members of the Committee, including Chairman and Vice Chairman, whose term expiring under the provisions of this Ordinance, their continuation in the office, from the date of expiring of thier term, are validated in all respects, as if they deemed to have been validly nominated for the said period. **Validation.**

**E.S.L. NARASIMHAN,**
Governor of Telangana.

**A. SANTHOSH REDDY,**
Secretary to Government,
Legal Affairs, Legislative Affairs & Justice,
Law Department.

Registered No. HSE/49

# తెలంగాణ రాజపత్రము

# THE TELANGANA GAZETTE

## PART IV-B EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 1] HYDERABAD, FRIDAY, FEBRUARY 13, 2015.

## TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS Etc.

2015, ఫిబ్రవరి 13వ తేదీన గవర్నరు జారీ చేసిన ఈ క్రింది అధ్యాదేశమును అందరి ఎరుక నిమిత్తము ఇందుమూలముగా ప్రచురించడమైనది.

## 2015 లోని 1వ అధ్యాదేశము

భారత ప్రజా రాజ్యపు అరవై ఆరవ సంవత్సరములో గవర్నరుచే జారీచేయబడినది.

# తెలంగాణ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966ను సవరించుటకైన అధ్యాదేశము.

ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966 ను తెలంగాణ రాష్ట్రమునకు అనువర్తింపజేయవలసిన పర్యవసానంగా రాష్ట్రావసరాలకు తగినట్లుగా సదరు వ్యవసాయ మార్కెట్ల కమిటీలను తిరిగి ఏర్పాటు చేయడం ద్వారా పెంపకందార్ల యొక్క హితములను కాపాడుట కొరకు మరియు వ్యవసాయ మార్కెట్ల కమిటీల కార్యనిర్వహణను మెరుగు పరచుట కొరకు తెలంగాణ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966 క్రింద వ్యవసాయ మార్కెట్ కమిటీల కూర్పును మరియు కాలావధిని మార్చవలసిన అవసరమున్నదని భావించినందుననూ;

రాష్ట్ర శాసనమండలి ఇప్పుడు అధివేశనములో లేనందుననూ మరియు వెంటనే చర్య తీసుకోవలసిన పరిస్థితులు ఏర్పడినవని తెలంగాణ గవర్నరు అభిప్రాయపడినందుననూ;

భారత సంవిధానం యొక్క 213వ అనుచ్ఛేదపు ఖండము (1) ద్వారా ఒసగబడిన అధికారాలను వినియోగిస్తూ, గవర్నరు ఇప్పుడు ఇందుమూలంగా ఈ క్రింది అధ్యాదేశమును జారీ చేయుచున్నారు:-

సంగ్రహ నామము మరియు ప్రారంభము.

1. (1) ఈ అధ్యాదేశమును తెలంగాణ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) అధ్యాదేశము, 2015 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2012 జనవరి 1వ తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) తెలంగాణ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966 లోని 5వ పరిచ్ఛేదములో,- 5వ పరిచ్ఛేదమునకు సవరణ.

(1) ఉప-పరిచ్ఛేదము (1)లో :-

(ఎ) ప్రారంభపు పేరాలోని, "పద్దెనిమిది" అను పదమునకు బదులుగా "పద్నాలుగు" అను పదమును ఉంచవలెను;

(బి) ఖండము (i)లో, "పదకొండు" అను పదమునకు బదులుగా "ఎనిమిది" అను పదమును మరియు "నియమించబడిన" అను పదమునకు బదులుగా "నామనిర్ధేశము చేయబడిన" అను పదమును ఉంచవలెను;

(సి) రెండవ వినాయింపులోని ఖండము (i) లో, "ఐదుగురు" అను పదమునకు బదులుగా "ముగ్గురు" అను పదమును ఉంచవలెను;

(డి) ఖండము (ii) లో, "ముగ్గురు" అను పదమునకు బదులుగా "ఇద్దరు" అను పదమును మరియు "నియమించబడిన" అను పదమునకు బదులుగా "నామనిర్దేశము చేయబడిన" అను పదమును వరుసగా ఉంచవలెను;

(ఇ) ఖండము (iii)లో, "నియమించబడిన" అను పదమునకు బదులుగా "నామనిర్దేశము చేయబడిన" అను పదమును ఉంచవలెను.

(2) ఉప పరిచ్ఛేదము (2)లో, "నియమించబడిన " అను పదము వచ్చిన రెండు చోట్ల, దానికి బదులుగా "నామనిర్దేశము చేయబడిన" అను పదమును ఉంచవలెను.

(3) దాని క్రింద గల మొదటి వినాయింపుతో సహా ఉప పరిచ్ఛేదము (3) నకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా:-

"(3) ఈ చట్టములో ఇతర విధముగా నిబంధించిననే తప్ప, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నామనిర్దేశము చేయబడిన సభ్యుల యొక్క పదవీకాలావధి నామనిర్దేశము చేయబడిన తేదీ నుండి ఒక సంవత్సరము వరకు వుండవలెను:

O-283-2

అయితే, ఉప-పరిచ్ఛేదము (I)లోని ఖండము (ii) క్రింద నామనిర్దేశము చేయబడిన సభ్యుడు అతడు/ ఆమె వ్యాపారస్థునిగా వుండుటను విరమించినచో పదవిని కోల్పోవును;

(4) ఉప పరిచ్ఛేదము (6)లో "నియామకము" అను పదమునకు బదులుగా "నామనిర్దేశము" అను పదమును ఉంచవలెను;

(5) ఉప పరిచ్ఛేదము (9)లో, "నియమించబడిన" అనుపదమునకు బదులుగా "నామనిర్దేశము చేయబడిన" అను పదమును ఉంచవలెను;

(6) ఉప-పరిచ్ఛేదము (10)లో "నియమించబడిన" అను పదమునకు బదులుగా "నామనిర్దేశము చేయబడిన" అను పదమును ఉంచవలెను;

(7) ఉప పరిచ్ఛేదము (10) తరువాత, ఈ క్రింది ఉప పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,-

"(11) ఈ చట్టములోని ఏవేని నిబంధనలలో ఏమి ఉన్నప్పటికిని, ఛైర్మన్ మరియు వైస్ ఛైర్మన్‌తో సహా కమిటీలోని సభ్యులు ప్రభుత్వము యొక్క అనుగ్రహమున్నంత వరకు పదవియందుండెదరు.".

5-ఏ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని, 5-ఏ పరిచ్ఛేదములో,-

(1) ఉప-పరిచ్ఛేదము (1)లో "మరియు నియమించబడిన" అను పదములను తొలగించవలెను;

(2) ఉప-పరిచ్ఛేదము (2)లో "నియమించబడిన" అను పదము వచ్చిన రెండుచోట్ల వాటికి బదులుగా "నామనిర్దేశము చేయబడిన" అను పదములను ఉంచవలెను;

(3) ఉప-పరిచ్ఛేదము (3)లో,-

(i) "నియమించబడిన" అను పదమునకు బదులుగా "నామనిర్దేశము చేయబడిన" అను పదమును మరియు "నియామకము" అను పదమునకు బదులుగా "నామనిర్దేశము" అను పదమును వరుసగా ఉంచవలెను;

(ii) మొదటి వినాయింపులో "నియమించబడిన" అను పదమునకు బదులుగా "నామనిర్దేశము చేయబడిన" అను పదమును ఉంచవలెను.

4. ప్రధాన చట్టములోని, 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)లో,- 6వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఖండము (ఎ)లో "నియమించవచ్చును" అను పదములకు బదులుగా "నామనిర్దేశము చేయవచ్చును" అను పదములను ఉంచవలెను;

(ii) ఖండము (బి)లో "నియమించబడిన" అను పదమునకు బదులుగా "నామనిర్దేశము చేయబడిన" అను పదమును ఉంచవలెను;

(iii) ఖండము (సి)లో "నియమించబడిన" అను పదమునకు బదులుగా "నామనిర్దేశము చేయబడిన" అను పదమును ఉంచవలెను;

(iv) ఖండము (డి)లో,-

(ఎ) "నియామకము" అను పదమునకు బదులుగా "నామనిర్దేశము" అను పదమును ఉంచవలెను;

(బి) "నియమించబడిన" అను పదము వచ్చిన రెండు చోట్ల వాటికి బదులుగా "నామనిర్దేశము చేయబడిన" అను పదమును ఉంచవలెను.

5. ప్రధాన చట్టములోని, 11వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో "నియమించబడిన" అను పదమునకు బదులుగా "నామనిర్దేశము చేయబడిన" అను పదమును ఉంచవలెను. 11వ పరిచ్ఛేదమునకు సవరణ.

22వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టములోని, 22వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)లోని, ఖండము (ఎ)లో "నియమించు" అను పదమునకు బదులుగా "నామనిర్దేశముచేయు" అను పదమును ఉంచవలెను.

33వ పరిచ్ఛేదమునకు సవరణ.

7. ప్రధాన చట్టములోని, 33వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లోని, ఖండములు (i) మరియు (ii) లలో, "నియామకము" అను పదమునకు బదులుగా "నామనిర్దేశము" అను పదమును ఉంచవలెను.

శాసన మాన్యత.

8. ఈ చట్టము యొక్క ఏవేని నిబంధనలలో ఏమి ఉన్నప్పటికినీ, ఈ అధ్యాదేశము లోని నిబంధనల క్రింద ఛైర్మన్ మరియు వైస్ ఛైర్మన్‌తో సహా పదవీ కాలావధి ముగియుచున్న కమిటీ సభ్యులు, సదరు కాలావధికి వారు శాసనమాన్యతతో నామనిర్దేశము చేయబడినట్లుగా భావించబడి, వారి కాలావధి ముగియుచున్న తేదీ నుండి, వారిని పదవిలో కొనసాగించుట అన్నివిధాల శాసన మాన్యమై ఉండును.

ఇ. ఎస్. ఎల్. నరసింహన్,
తెలంగాణ గవర్నరు.

ఏ. సంతోష్ రెడ్డి,
ప్రభుత్వ కార్యదర్శి, న్యాయవ్యవహారములు,
శాసన వ్యవహారములు మరియు
న్యాయపాలన, న్యాయశాఖ.

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING AT LEGISLATIVE ASSEMBLY PRESS, HYDERABAD, 2015.